# యోగ జీవన తరంగిణి

February 2021 ISSUE 2 VOL 2

## శ్రీమత్ భగవత్ గీతా జయంతి – గీతోపన్యాసం ఆమూలాగ్రం



# శ్రీ శ్రీ శ్రీ గురువుగారి మాతృ తిథి సందర్భము గా ఆశ్రమం Feb 14th కార్యక్రమం

కీ.శే . శ్రీమతి వండాన లక్ష్మి నరసమ్మ గారి మూడవ పుణ్య తిథి సందర్భముగా శ్రీ అంతర్ముఖానందుల వారు అనుగ్రహ భాషణం చేశారు. శ్రీ గురువుగారి మాతృదేవులు 2019 జనవరి 20 మాఘ శుద్ధ తదియ నాడు పరమపదించారు. అప్పటికి అమ్మగారు 96 సంవత్సరములు జీవించి ఉన్నారు. శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానందులవారి దగ్గర ఉపదేశం పొంది యోగం చేస్తుండేవారు. ఆమె ముఖ వర్చస్సు అందరూ గుర్తించేవారు. ప్రతి ఒక్క శిష్యులను సాదరంగా నవ్వుతూ అందరినీ గుర్తు ఉంచుకొని ఆ తల్లి ఆదరించేవారు. 'మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్య దేవో భవ, అతిథి దేవో భవ.' మొదట తల్లి, తరువాత తండ్రి, తరువాత గురువు, తరువాత అతిథి - వ్యవహారము లో ఈ విధంగా గౌరవించాలి.

అధ్యాత్మికం గా 'న గురోర్ అధికం కశ్చిత్' - గురువు కంటే అధికము ఎవ్వరూ లేరు. అద్వైతం కీ వెళ్తుండి కూడా ద్వైతం లో కొన్ని వ్యవహరించాలి. కొన్ని ధర్మాలు పాటించాలి. ప్రదానమైనది తల్లి తండ్రులను గౌరవించాలి. వారి శరీర పతన అనంతరము కూడా వారి అనుగ్రహము మనకు కలగాలి. ఈ అనుగ్రహము చాలా అవసరము. గృహస్తులైనా, సన్యాసులైనా తల్లి అనుగ్రహం పొందాలి. ఇంకా ఎన్నెన్నో వెలలేని సాధనా సంపత్తి తో అద్భుత ప్రసంగం చేశారు.









# Sri Kuriti Suryanarayana garu receiving blessings



Sri Kuriti Suryanarayana garu, came to Ashram with family, village members and took blessings from Sri Swamiji, Sri Guruji.

Sri Kuriti Suryanarayana garu contesting as Golladi Hamlet president in the coming Panchayath Elections on 13th feb, 2021. Kamannavalasa village comes under Golladi hamlet.




SWAMY RAMANANDA PARAMAHAMS
MAHASAMADHI





# గుప్తమైన గురు భక్తితో ఓఅత్మ నమస్కారం

ఓం శ్రీ గురుభ్యోనము:

లోన కలకాలం బంధిచలేని ఈ జీవం
లోలోన దాచెయ్యలేని భావం ప్రభావం
గురు ఉపదేశంలో అందిన మీ స్థిరమైన సందేశం
తొలిచే అన్ని సందేహాలకు సరైన సమాధానం
మనసును అవహించిన మాయా మొహం
పదునైన గురు పలుకులుతో మటుమాయం

గురువు చూపుల్లోని ఆంతర్యం అమ్మ ప్రేమతత్వం
నిరంతర సాధనలోనే సాధ్యం గురు ఆదరణం
మది గుర్తించే గురు ప్రబోధాల పరమార్థం
గురు సాన్నిధ్యం మూల చిత్తశోక నివారణం
సదా సాగే సత్సంగం మీ సజ్జన సాంగత్యం
సంసారివైనా ఏ బంధం అంటని సన్యాసి తత్వం

గుప్తమైన గురు భక్తితో ఓఅత్మ నమస్కారం
శిక్షణలో భాగమైన జన్మజన్మల సంస్కారం
ఈ యోగ రహస్యం మాకు దక్కిన మహాభాగ్యం
ఎన్నడు ఆగని అభ్యాసానికి తోడైన నమ్మకం
అంతరాంతరాళాల్లో కమ్ముతున్న కమ్మని అనుభవం
నిలిచిపోవాలిలా కలకాలం మీ కృపతో ఈ అంతర్ముఖానందనందం
జై గురుదేవ!

.. సింధు

# భవ రోగుల పాలిట ఆశాకిరణం



పరమ పూజ్యులు గురుదేవులు  శ్రీ శ్రీ శ్రీ  అంతర్ముఖానంద  స్వాములవారికి
ఆత్మ నమస్కారములు!

ఆశయ సాధన ధ్యేయం
అవిరళ సేవాభావం
ప్రవిమల  దీక్షా స్ఫురణం
వాడని చిరు ధరహాసం
రోగుల పాలిట ఆశాకిరణం
విజ్ఞాన తేజో దీప్తి
అపూర్వ చేతనా స్ఫూర్తి

అవార్డులు రివార్డులు వైద్యరంగంలో ఎన్నో
ప్రశంసలు బంగారు పతకములు ఎన్నో  మరి ఎన్నెన్నో
ఆధ్యాత్మిక రంగంలో ప్రవేశించి,
ఆత్మ సాక్షాత్కారమును పొంది,
అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్న మమ్ములను ఉద్ధరించి,
కనికరించి యోగమును బోధించి,
మమ్ము కృతార్థులను చేయదలచిన మిమ్ము,
గురుదేవులుగా పొందిన మేము,
ధన్యులము, ధన్యవాదములు,
గురువరేణ్యా!! అంతర్ముఖానందా!!
స్వామీ!! శతకోటి పాద నమస్కారములు!!
ఆత్మ నమస్కారములు!!

శేషా రత్నం – చికాగో